ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

జిల్లాలో వినాయక నిమజ్జనం బుధవారం శోభాయమానంగా సాగింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజున లడ్డూ వేలంపాటలు నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో భాగంగా గణనాథులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో ఉంచి అంగరంగ వైభవంగా శోభాయాత్ర చేశారు. నిమజ్జనానికి ముందుకు మండపాల వద్ద భారీగా అన్నదానాలు చేశారు. అనంతరం సమీప చెరువులు, కాలువల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


బెజుగంచెరువుతండాలో శోభాయాత్రలో పాల్గొన్న గిరిజనులు


బంజారతండాలో శోభాయాత్రలో నృత్యాలు


సదాశివనగర్‌లో..


తాడ్వాయి మండల కేంద్రంలో గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు


మొగాలో గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

గజ్యానాయక్ తండాలో ..


జిల్లా కేంద్రంలోని శాస్త్రి ఆదర్శ సంఘం మండపాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ


జంగంపల్లిలో కారుపై ..

మాచారెడ్డి చౌరస్తాలో నిమజ్జనం


బీబీపేట: ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం


బీర్కూర్‌లో..


గాంధారిలో ..


కలెక్టరేట్‌లో గణేశ్ నిమజ్జన వేడుకలు

క్లుప్తంగా

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



పిట్లం(జుక్కల్): చిల్లర్గి గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన 3, సిద్ధాపూర్ గ్రామంలో 1 హైమాస్ట్ లైట్లను మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు విజయ్ మాట్లాడుతూ.. మండల పరిషత్ రూ.5 లక్షల నిధులతో ఈ లైట్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, సర్పంచ్ రమేశ్, నాయకులు శ్రీనివాసరెడ్డి, మైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



ఎల్లారెడ్డి: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు



భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయంలో రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను స్థపతి వల్లినాయగం పరిశీలించారు. ఆలయంలో రాజగోపురం, మాఢవీధులతో పాటు మాత భువనేశ్వరీ దేవీ ఆలయాన్ని కూడా సుందరంగా నిర్మించేందుకు నిధులు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ ఓంప్రకాశ్, మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, పూజారి రామగిరిశర్మ పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి



భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నా రెగ్యులరైజ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ధర్నా



ఎల్లారెడ్డి: పట్టణంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు బుధవారం ధర్నా చేశారు. ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని వారు కోరారు.

వైద్య శిబిరం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. మత్తమాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు.

మేనూర్‌లో ఆయుర్వేద శిబిరం

మద్నూర్(జుక్కల్): మేనూర్‌లో బుధవారం ఉచిత ఆయుర్వేద ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. 150 మంది రోగులకు పరీక్షించి మందులను అందించారు. డాక్టర్ ఉమాదేవి, స్వప్న, బస్వరాజ్, సిబ్బంది ఉన్నారు.

కామారెడ్డి బల్దియా కార్మికులకు..

కామారెడ్డి టౌన్: స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్, అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షించి మందులను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ దేవేందర్, డిప్యూటి డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్ సాయి ఈశ్వరీ తదితరులున్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలి



లింగంపేట/బిచ్కుంద: గణేష్ నిర్వాహకులు నిమజ్జనాన్ని ప్రశాంతంగా చేసుకోవాలని లింగంపేట ఎస్సై ప్రభాకర్, బిచ్కుంద ఎస్సై మురళి, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు సూచించారు. నిమజ్జనం ఏర్పాట్లను బుధవారం వారు వేర్వేరుగా పరిశీలించారు.

బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విప్

దోమకొండ: తెలంగాణ కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న బాపూజీ విగ్రహానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల పద్మశాలి సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మ్యాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్, జిల్లా కమిటి ప్రతినిధులు అందే గణేష్, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు భూమి సేకరణ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల్లో భాగంగా భూ సేకరణ చేస్తున్నట్లు ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం భూంపల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. భూంపల్లికి చెందిన దండేపల్లి రాధాబాయి సంగారావు, లింగపల్లికి చెందిన మోతాజిగారి రామారావు, మోతాజిగారి లక్ష్మణ్‌రావు, మనోమర్ బాబా మచాలే, ప్రశాంత్(భూంపల్లి)లకు చెందిన భూములు కోల్పోతుండటంతో రైతులకు అవగాహన కల్పించారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలను వివరించారు. తహసీల్దార్ హిమబిందు, సర్పంచ్ లలితాబాయి, ఉప సర్పంచ్ సాయిలు, సీనియర్ అసిస్టెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి

ఆర్మీ జవాన్‌కు అంతిమ వీడ్కోలు


అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేందర్


అంతిమయాత్రలో ర్యాలీగా వెళ్తున్న ప్రజలు

రాజంపేట: బస్వన్నపల్లి గామానికి చెందిన ఆర్మీ జవాన్ ఈగ జైపాల్ రెడ్డి సోమవారం రాత్రి 10 గంటల సమయంలో విధి నిర్వహణలో ఉండగా రాజస్థాన్ రాష్ట్రం అల్వార్ జంక్షన్ నుంచి ఢిల్లీ వెళ్లే క్రమంలో రైలు ఎక్కబోతూ జారి రైలు కిందపడి మృతి చెందారు. బుధవారం స్వగ్రామం బస్వన్నపల్లికి ఆయన పార్థివ దేహం చేరుకుంది. కామారెడ్డి సరంపల్లి గేటు నుంచి బస్వన్నపల్లి వరకు 10 కిలోమీటర్ల మేర గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాలవారు బైకులపై ర్యాలీతో ఆయన అంతిమయాత్ర కొనసాగించారు. సైనిక లాంఛనాలతో జవాన్ ఈగ జైపాల్ రెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవిందర్ రెడ్డిలు పాల్గొని నివాళులు అర్పించారు.

తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్


జిల్లా గ్రంథాలయ సంస్థలో..


ఎల్లారెడ్డిలో నివాళులర్పిస్తున్న పద్మశాలి నేతలు

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో బాపూజీ కీలక పాత్ర పోషించారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బాపూజీ ఎంతో కృషి చేశారని వక్తలు కొనియాడారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా బాపూజీని అభివర్ణించారు. – సాక్షి నెట్‌వర్క్


నాగిరెడ్డిపేటలో ..


లింగంపేట పద్మశాలి సంఘంలో..


తాడ్వాయి శాఖ గ్రంథాలయంలో..


మద్నూర్‌లో పద్మశాలి గల్లీలో..


జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు


జిల్లా పోలీసు కార్యాలయంలో..


జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద..బీఆర్ఎస్ నేతలు


బాన్సువాడలో ..

అసైన్‌మెంట్ భూములకు పట్టాలివ్వాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): అసైన్‌మెంట్ భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాపాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లింగంపల్లికలాన్, తాండూర్, బొల్లారం గ్రామాలకు చెందిన పలువురు రైతులు బుధవారం నాగిరెడ్డిపేట మండలకేంద్రంలో బోధన్-హైద్రాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న తమ భూములకు పట్టాపాసుపుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు గంట పాటు రాస్తారోకో చేయడం వల్ల ప్రధాన రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న పోలీసులు రైతుల వద్దకు చేరుకొని ఆందోళన విరమించాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఆందోళనకారులు వినిపించుకోకపోవడంతో తహసీల్దార్ మహేందర్ కుమార్ రైతుల వద్దకు చేరుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఎంపీపీ రాజ్‌దాస్, లింగంపల్లికలాన్ గ్రామ సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు సామయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేటలో రాస్తారోకో చేస్తున్న రైతులు

తహసీల్ కార్యాలయం తనిఖీ

నస్రుల్లాబాద్(బాన్సువాడ): స్థానిక తహసీల్ కార్యాలయాన్ని బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఫారాలు- 6, 7, 8లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఉండేలా చూడాలని తహసీల్దార్ రాజును ఆదేశించారు. ఆయన వెంట గిర్దావార్ అంజు, సిబ్బంది ఉన్నారు.


పరిశీలిస్తున్న బాన్సువాడ ఆర్డీవో భుజంగ రావు

సంక్షిప్తం

పన్నుల వసూళ్లకు సహకరించాలి



నిజాంసాగర్(జుక్కల్): ఇంటి పన్నుల వసూళ్లకు గ్రామ ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి గంగారాం అన్నారు. బుధవారం బంజపల్లి జీపీలో ఇంటి పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ముప్పై ఎనిమిదేళ్ల కల

నిజాంసాగర్(జుక్కల్): ముప్పై ఎనిమిది సంవత్సరాల కల సీఎం కేసీఆర్ హయాంలో నెరవేరుతోందని జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మహమ్మద్‌నగర్ మండల ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేయగా తహసీల్ కార్యాలయం ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో కొత్త మండలాన్ని ఎమ్మెల్సీ కవిత, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే హన్మంత్ సింధే చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఆయన వెంట గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు సంఘమేశ్వర్ గౌడ్, లింగాల రాంచందర్, చింతకింది కాశయ్య, రామాగౌడ్, తదితరులున్నారు.



పశువులతో రైతులకు అదనపు ఆదాయం


మందులు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్

బిచ్కుంద(జుక్కల్): రైతులు వ్యవసాయంతో పాటు పశువులు కూడా పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం ఆర్జించవచ్చని మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్ అన్నారు. బుధవారం తక్కడ్‌పల్లిలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు టీకాలిచ్చి శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు, దాణా పంపిణీ చేశారు. కార్యదర్శి రాజేశ్వర్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమాచారం..

■ అక్టోబర్ 1న రక్తదాతల ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటై 15 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా అక్టోబర్ 1న కామారెడ్డి కర్షక్ బీఎడ్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు సమూహ వ్యవస్థాపకుడు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్‌లు తెలిపారు. రక్తదాతలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

■ దరఖాస్తుల ఆహ్వానం

మాచారెడ్డి: 2023–24 సంవత్సరానికి గాను పండ్ల తోటల పెంపకం కోసం ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ బుధవారం కోరారు. 2 నుంచి 5 ఎకరాల భూమి, బోరుబావి విద్యుత్ కనెక్షన్ అలాగే ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న రైతులు అర్హులని తెలిపారు. దరఖాస్తులను అక్టోబర్ 1లోపు ఏఈవోలకు అందజేయాలన్నారు.

మంత్రి కేటీఆర్‌కు వినతి

కామారెడ్డి టౌన్: సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులు మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం సిరిసిల్లా జిల్లాలోని గంబీరావ్‌పేట మండలంలో మంత్రిని జిల్లా ఉద్యోగులు కలిసి విన్నవించుకున్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

కామారెడ్డి జోనల్ ఖోఖో క్రీడాకారుల ఎంపిక



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి జోనల్ ఖోఖో క్రీడలకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-14, 17 బాలబాలికలను ఎంపికలు నిర్వహించినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కామారెడ్డి జోన్ ప్రతినిధులు ఎస్.మధుసూదన్‌రెడ్డి, జె.మోహన్‌రెడ్డి, పి.సంజీవులు, అంజనేయులు తెలిపారు. ప్రతిభ చూపిన 29 మంది బాలికలు, 25 మంది బాలురు ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు.

ఎల్లారెడ్డి నుంచి..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): గండిమాసానిపేట జెడ్పీ పాఠశాలలో బుధవారం అండర్-14, 17 విభాగాలకు సంబంధించి ఖోఖో టీంలకు విద్యార్థులను ఎంపిక చేసినట్లు పీడీ అతీకుల్లా తెలిపారు. ఈనెల 29న కామారెడ్డిలో జోనల్ ఖోఖో పోటీలు జరుగనున్నట్లు ఆయన తెలిపారు.